### బీఆర్ఎస్ మండల మైనార్టీ అధ్యక్షుడు

# కాంగ్రెస్ గూటికి..

**పొంగులేటి సమక్షంలో పార్టీలో చేరిన ఎండి.ఖలీల్ అహ్మద్**

**శామ్, ఆగస్టు 01(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షుడు, ముస్లిం హక్కుల పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, వార్డు మెంబర్ ఎండి ఖలీల్ అహ్మద్ బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ కో–చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తొలిసారిగా కొత్తగూడెం నియోజకవర్గం రావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీతో పాటు కొత్తగూడెం క్లబ్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షుడు, ముస్లిం హక్కుల పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, వార్డు మెంబర్ ఎండి ఖలీల్ అహ్మద్ మాజీ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ కో–చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య సమక్షంలో ఊకంటి గోపాలరావు నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎండి.ఖలీల్ అహ్మద్‌కు పొంగులేటి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఎండి.ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీలకు, దళితులకు, పేద ప్రజలకు న్యాయం చేయాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, బీఆర్ఎస్ పార్టీ కేవలం కమీషన్ల మీదనే దృష్టి వుంది తప్ప ప్రజల సమస్యలపై లేదని విమర్శించారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని, అందుకు తామంతా కృషి చేస్తానని పేర్కొన్నారు. ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేసేది కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.





### రెండో విడత అక్రిడిటేషన్ కార్డులను

# మంజూరు చేయాలి

**జిల్లా కలెక్టర్‌కు టియూడబ్ల్యూజె (టిజెఫ్ )143 వినతి**

**శామ్, ఆగస్టు 01(కెరటం ప్రతినిధి)**

ఆన్లైన్ చేసుకున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికి రెండో విడత సమావేశం ఏర్పాటు చేసి అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయాలని టియూడబ్ల్యూజె (టిజెఎఫ్ –హెచ్ –143) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలాకి టియూడబ్ల్యూజె (టిజెఎఫ్ –హెచ్ –143) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం యూనియన్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా టియూడబ్ల్యూజె (టిజెఎఫ్ –హెచ్ –143) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. అక్రిడిటేషన్ కార్డు లేకపోవటం వలన కొంతమంది వర్కింగ్ జర్నలిస్టులకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు పడుతున్నారని, రెండో విడత సమావేశాన్ని ఏర్పాటు చేసి పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయవలసిందిగా కోరారు. టియూడబ్ల్యూజె (టిజెఎఫ్ –హెచ్ –143) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ విజ్ఞప్తి మేరకు కలెక్టర్ డిపిఆర్వో శ్రీనివాస్‌కు త్వరలోనే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యను సత్వరమే పరిష్కరిస్తామని టియూడబ్ల్యూజె (టిజెఎఫ్ –హెచ్ –143) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనియన్ బాధ్యులకు జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో టియూడబ్ల్యూజె (టిజెఎఫ్ –హెచ్ –143) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి షఫీ మహమ్మద్, టెంజు జిల్లా అధ్యక్షులు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు వట్టికొండ రవి, చంద్ర నరసింహారావు, కాటా సత్యం ఉన్నారు.

# నాసిరకంగా నాగారం చెక్ డ్యాం

- **రూ.12.74 కోట్ల ప్రజాధనం వరద నీటిపాలు**
- **అధికారుల లాలూచి..అధికార పార్టీ కమీషన్ల కక్కుర్తి**
- **కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలి**
- **బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్**
- **పార్టీ శ్రేణులతో కలిసి వరదల్లో కొట్టుకుపోయిన నాగారం చెక్ డ్యామ్ సందర్శన**



**శామ్, ఆగస్టు 01(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని నాగారం వద్ద రూ 12.74 కోట్లతో నిర్మించిన చెక్ డ్యామ్ నిర్మాణ పనులు పూర్తిగా నాసిరకం మెటీరియల్‌తో నిర్మించారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి నాగారం వరదల్లో కొట్టుకుపోయిన చెక్ డ్యామ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం అధికార పార్టీ కమిషన్లకు కక్కుర్తి పడడం వల్లే ఇంత పెద్ద అవినీతి చోటుచేసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాదనంతో నిర్మాణం చేపట్టినప్పుడు పూర్తి బాధ్యతతో వ్యవహరించాల్సింది పోయి అందిన కాడికి దోచుకుందామని ఆలోచన చేయడం వల్లే పెద్ద ఎత్తున నష్టం వాటిల్లి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్ డ్యామ్ నిర్మాణం జరిగే సమయంలో ఇరిగేషన్ అధికారులు పూర్తిగా పర్యవేక్షణ లోపించిందని, అధికార పార్టీ నాయకులు నియోజకవర్గంలో జరిగే ప్రతి పనికి కమీషన్లు వసూలు చేయడం వల్ల నాణ్యతతో జరగాల్సిన పనులు అన్ని నాసిరకంగా జరుగుతున్నాయని ఆరోపించారు. చెక్ డ్యామ్ నిర్మాణంలో సదరు కాంట్రాక్టర్ ఎలాంటి పారదర్శకత పాటించలేదని దీంతో ఇటీవల కురిసిన వర్షాలకు చెక్ డ్యామ్ కొట్టుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంత నిర్భయంగా నాసిరకం నిర్మాణం చేసిన సదరు కాంట్రాక్టర్ ను తక్షణమే బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు వాస్తవానికి చెక్ డ్యామ్ నిర్మాణానికి 20 ఎంఎం,18 ఎంఏం రాడ్లను వాడాల్సి ఉండగా అలాంటిది ఏమీ పట్టించుకోకుండా నిర్మాణాలు చేసుకుంటూ వెల్లిపోయారన్నారు.ఈ నాసిరకం చెక్ డ్యామ్ నిర్మాణం జరగడం వల్ల వరద నీరు చుట్టుపక్కల ఉన్న రైతుల పంట పొలాల్లోకి ప్రవేశించిందని,వరద ఉధృతిలో పంట పొలాలు అదేవిధంగా పొలాల కోసం ఏర్పాటుచేసిన నీటి మీటర్లు సైతం కొట్టుకుపోయాయని,వరద ప్రభావం తగ్గి మూడు రోజులు అవుతున్న నాగారం రైతులను పరామర్శించేందుకు అధికారులు గానీ, అధికార పార్టీ నాయకులు గానీ ఇటువైపే చూడలేదని,తక్షణమే అధికారులు స్పందించి నష్టపోయిన రైతులకు తక్షణ సహాయం కింద పరిహారం అందించాలని బీఎస్పీ పార్టీ తరపున డిమాండ్ చేశారు.అదే విధంగా 12.74 కోట్లతో జరిగిన నాసిరకపు చెక్ డ్యామ్ నిర్మాణంపై విచారణ చేసి సదరు కాంట్రాక్టర్ పై బిల్లులు మంజూరు చేసిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో నాగారం రైతులను వెంటేసుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ బండి రమణి, తేజవాత్ కోటయ్య,పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, మండల అధ్యక్షురాలు కాటబోయిన వసుంధర, నూనవత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

